# దేవునితో నా దైనిక నడక

# 4

## "పరిశుద్ధత, పరిశుద్ధత, పరిశుద్ధత!"

నేడు జనులకు ఒకే ఒక గురి ఉంది. అది "సంతోషంగా" ఉండడం. వారు "ఉల్లాసం, వినోదం, సరదా, ఆటలు" కోరతారు. "సంతోషంగా" ఉండడాన్ని, బైబిలు ఆనందంతో మిళితం చేయవద్దు. ఎక్కువ మంది పరిశుద్ధంగా ఉండేదానికంటే సంతోషంగాను, పవిత్రంగాను ఉండడంకంటె క్షేమంగాను, నమ్మకంగాను ఉండడంకంటె విజయవంతంగా ఉండ అనేకులు కోరుతారు. అంతకంటె విషాదం ఏమంటే తమ పిల్లలు "సంతోషంగా" ఉండాలని ఎక్కువమంది తల్లిదండ్రులు కోరతారు. అంతకంటే విషాదకరమయ్యింది ఏమంటే – వారు క్షేమంగా ఉండరు. కొందరైతే, తమ నీచమైన పాప స్థితిలో నిలిచియుండి, "నా జీవిత విధానం పాపంతో కూడిందైనా, నేను సంతోషంగా ఉండాలని దేవుడు కోరుతున్నట్టు నేను భావిస్తున్నా"నని కొందరు తీర్మానాలు చెప్పుతారు. యథార్థమైన భక్తి, "సంతోషంగా" ఉండడం అనేవి సాధారణంగా మిళితం కావు. దాని నిర్వచనాన్ని బట్టి, "సంతోషంగా" ఉండమని దేవుడు ఎవనికి ఎన్నడు ఆజ్ఞాపించలేదు.

అదే విధంగా, ఆధునిక సమాజం ఆరోగ్యాన్ని తమ రూపంలో ప్రదర్శిస్తారు. ఇది "ఇప్పుడున్న" సంగతి! జనులు వ్యాయామం చేస్తారు, మూలికలను లేక ఆకులను ఉపయోగిస్తున్నారు, ప్రతివిధమైన నూతన గిమ్మిక్‌ను వినియోగిస్తున్నారు. వారు తమ శరీరాలను ఆరోగ్యాంగా చేసికోంటూ, వారు తమ ఆత్మలను అశ్రద్ధ చేస్తున్నారు.

పరిశుద్ధత ఎక్కడికి పోయింది? సంతోషాన్ని నేరుగా వెంటాడినప్పుడు అది విడిచి పోతుంది. ఆరోగ్యం అంతిమ మరణాన్ని జయించనేరదు. "అందరితో సమాధానమును పరిశుద్ధతయు కలిగియుండుటకు ప్రయత్నించుడి" (హెబ్రీ. 12:14). శీలం లేకుండ వ్యక్తులను, సంఘాలను మనం కట్ట ప్రయత్నించినప్పుడు మనం తప్పిపోతాం. మనకు పెద్ద సంఘం కావాలి కాని పరిశుద్ధమైన సంఘం కాదు. సంఘపు ఇంటర్‌వ్యూస్‌లో, నా వయస్సు, విద్య, నా యోగ్యతలు, సంఘం ఎదుర్కొంటున్న విషయాలు నన్ను అడిగారు. "నీవు పరిశుద్ధుడవుగా ఉన్నావా?" అని నన్ను ఎవరే అడుగలేదు; "దేవునితో నీకు గాఢమైన బాంధవ్యం ఉందా?" అని అడుగలేదు. మన దైనిక నడక పరిశుద్ధమైన నడకయై ఉండాలి.

నేను కాలేజీలో ఉన్నప్పుడు, "సువార్తికులుగానున్న కుర్రవాళ్లను" ఒక విజిటింగ్ స్కాలర్ దిగ్భ్రమను, కోపమును పుట్టించాడు. దేవుని యొక్క మొదటి గుణలక్షణం పరిశుద్ధత గాని ప్రేమ కాదని అతడు అన్నాడు. ప్రేమను అతడు నాల్గవదిగా పేర్కొన్నాడు. పరిశుద్ధాత్మను మొదటిగా ఉంచడంలో అతడు రైటు. (ప్రేమ నాల్గవదన్న విషయం నాకు తెలియదు;

అది అయిదవదో లేక ఏడవదో) "మిమ్మల్ని పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి" (1 పేతురు 1:15, 16). పేతురు "పరిశుద్ధత, పరిశుద్ధత, పరిశుద్ధత" అని నొక్కి చెప్పాడు, "ప్రేమ, ప్రేమ, ప్రేమ" అనలేదు.

నేడు దేవుడు "లోపల" ఉన్నాడు – కాని పరిశుద్ధుడైన బైబిలు దేవుడు కాదు. ఇప్పుడు ట్రెండ్ అనంతుడు, నిత్యుడు, సజీవుడు, పరిశుద్ధుడైన దేవునివైపు వెళ్లడం కాదు! మన దైనిక నడక ఆ దేవునితో. దేవుడు పరిశుద్ధుడన్న విషయాన్ని నీవు ఆలోచింపకుంటే, నీవు దేవునికి భయపడవు. "దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను. మానవకోటికి ఇదియే విధి" (ప్రసంగి 12:13).

అవును, దేవుడు ప్రేమయైయున్నాడు (1 యోహాను 4:8, 16), దీనికి పైన, ఆయన వెలుగైయున్నాడు (1 యోహాను 1:5). దేవుని యొక్క సహజమైన పవిత్రతను గౌరవించాలి. దేవుని శీలాన్ని తేటగా మనం చూడగలగాలి! దేవుడు ప్రేమయైయున్నాడు, కాని ప్రేమ దేవుడు కాదు. ప్రేమ దేవుని నిర్వచింపదు; దేవుడు ప్రేమను నిర్వచిస్తాడు. దేవుడు ప్రేమయైనందున సిలువ అవసరం కాలేదు. ఆయన పరిశుద్ధుడైనందున అది కావలసి వచ్చింది. నీ కుమారుని చంపడంవలన నీవు నీ "ప్రేమను రుజువు" చేయవు – ఇది పిచ్చి. "ప్రేమామయుడైన దేవుడు పాపిని నరకానికి ఎలా పంపగలడు?" అనేది తప్పు ప్రశ్న. పరిశుద్ధుడైన దేవుడు పాపిని ఎలా నరకానికి పంపకుండ ఉండగలడు? దేవుడు పాపినిగాని, పాపాన్నిగాని తాకలేడు. పరిశుద్ధుడగు దేవుని సన్నిధిలో ఏ పాపియైనా నిలవడానికి హక్కుగాని హేతువుగాని లేదు! నిత్య సమస్య – "పాపి ఎలా పరిశుద్ధుడు కాగలడు?" అనేదే. ప్రతి పాపము శిక్షింపబడాలి. ఏ పాపమును పరలోకములోనికి ప్రవేశింపదు.

పాపమునకు వచ్చు జీతము మరణం (ఆది. 2:17; రోమా 6:23). పాపియైన మనుష్యుడు నశించినవాడై, నిస్సహాయుడై, నిరీక్షణ లేనివాడైయుంటాడు. పాపియైన మనుష్యుడు తన్ను తాను రక్షించుకోలేడు. దేవుని పరిశుద్ధత ఆయన ఉగ్రతను కోరుతుంది. దేవుడు దేవుడే అయ్యుండాలి. దేవుని పరిశుద్ధత న్యాయాన్ని కోరుతుంది. ఇది, యిప్పుడు, ప్రేమ యొక్క ఘనమైన మహిమయైయుంది. (కృపను సరిగా గ్రహించదమైయుంది) మనుష్యుడు ఏమి చేయజాలకపోయాడో, దేవుడు నరునిలో దానిని చేశాడు. దేవుడు మానవ జాతిలో క్రీస్తునందు ప్రవేశించాడు. యేసు సంపూర్ణమైన జీవితాన్ని జీవించి, తన రక్తాన్ని చిందించాడు. న్యాయం – మరణం, రక్తం, మరియు బలిని అధికార పూర్వకంగా కోరింది. ప్రేమ వెల చెల్లించింది! "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" (యోహాను 3:16ఎ). యేసు తన పాపాన్ని అనేకులకు క్రయధనంగా అప్పగించుకున్నాడు (మత్తయి 20:28). ఏకైక రక్షకుడైన యేసుక్రీస్తు ప్రతి మనుష్యుని కొరకు మరణం రుచి చూచాడు (హెబ్రీ. 2:9; అపొ. 4:11, 12). ఆయన పరిశుద్ధతకు వేరుగా దేవుని ప్రేమకు అర్థం ఉండదు. దేవుడు పరిశుద్ధుడుగానే నిలిచియుంటాడు; పాపముపై దేవుని ఉగ్రత సిలువపై క్రీస్తుమీద కుమ్మరింపబడింది. ఇది సువార్త! "దేవుడు క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు ..." (2 కొరింథీ. 5:19–21). యేసు క్రీస్తుకు వేరుగా, పాపులు తమ పాపములలోనే చస్తారు. యేసు పాపుల కొరకు, భక్తిహీనుల కొరకు చనిపోయాడు (రోమా 5:6–8). యేసు పాపులను రక్షింపబడేవారిలా చేశాడు. దేవుడు తానే ... తనకు తానే అర్పించుకున్నాడు ... తన ఉగ్రతనుండి రక్షించడానికి!

# పరిశుద్ధాత్మ మరియు నేను

## (1 కొరింథీ. 2:9-16)

> "నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ...మనము ఆత్మననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము" (గలతీ. 5:16, 17, 25).

వాస్తవంగా, పరిశుద్ధాత్మ లేకుండ ఆత్మ సంబంధమైన స్థితి ఉండనేరదు. గత ఏభై సంవత్సరాలుగా ఆత్మయందు అత్యాసక్తి కనపరచబడతుంది. దురదృష్టవశాత్తు అమితమైన భావనలే నిలిచాయి. ఆత్మ యొక్క గుర్తింపు సాధారణంగా (1) ఒకవైపు నిషేదం జరిగింది. (2) రెండోవైపు సెయింట్ వైటస్ డ్యాన్సు. రెండు విధానాలు – "ఆయనను మరచిపోదాం" అని ఒకటి, మరియు "వెర్రి ఎక్కి పోదాం పదా" అనేది రెండు – ఈ రెండును తప్పే.

ఆత్మను గూర్చిన మన గత భావన మనలను ఆత్మయందు వృద్ధి చేయలేదు. ఎందుకు? మొదటిగా, మనకు లేఖనాలు తెలియదు, రెండవది – మనకు బుద్ధిలేదు. సద్దూకయ్యులచే ప్రశ్నింపబడిన యేసు, వారికి జవాబిస్తూ, –"లేఖనములనుగాని దేవుని శక్తినిగాని ఎరుగక మీరు పొరబడుచున్నారు" అని తెలిపాడు (మత్తయి 22:23-32). ఆత్మ మనకు లేఖనములను అనుగ్రహించాడు (2 పేతురు 1:20, 21; 2 తిమోతి 3:15-17), మరియు వాటికి వేరుగా మనం ఆత్మయందు ఎదుగలేం. ఆత్మయు లేఖనాలు ఒకదానికొకటి విరుద్ధం కావు. ఇది ఆత్మ సంబంధమైన నడకకు లేఖనానుసారమైన మార్గం. హితబోధ బలమైన వ్రేళ్లను పాతుకొనజేస్తుంది. ఆత్మసంబంధమైన భక్తి కొరకని ఆ ధర్మశాస్త్రాన్ని విస్మరింపకూడదు. వాక్యాన్ని ప్రేమించుమని, ధ్యానించుమని, వాక్యానికి లోబడుమని **ఆత్మ** బోధిస్తున్నాడు. అనుభవాలు, ఆలోచనల మీదనేగాని లేఖనాలమీద ఆనుకొనని జనులు ఆత్మచేత బాధింపబడతారు.

బైబిలు తర్జుమాలలో – **ఆత్మను** "అది" అని "భూతము" అని సూచించినప్పుడు ఈ సమస్య మరింత కఠినమైపోయింది. **ఆత్మ** అనే ఆయన వ్యక్తి – ఆయన శక్తిగాని, పులకరింపుగాని, ఉద్వేగ సంబంధమైన భావనగాని, మరి ఏదోఒకదాని యొక్క వ్యక్తీకరణగాని కాదు. నేను ఎలా వ్యక్తినైయున్నానో ఆయన అంతగా వ్యక్తియైయున్నాడు. ఆయన వ్యక్తిత్వాన్ని కలిగినవాడైయున్నాడు. ఆయన వినగలడు, మాట్లాడగలడు, కోరగలడు, దుఃఖపడగలడు, ఆనందించగలడు. ప్రత్యక్షతకు అంటుకొనియుండు, ఊహలకు కాదు. బైబిలు సజీవమైనది (హెబ్రీ. 4:12); కేవలం సజీవమైన వాక్యము ద్వారానే **ఆత్మ** మనతో వ్యక్తిగతంగా మాట్లాడతాడు.

లేఖనాలు జ్ఞానంతోనే వర్తింపజేయాలి. "పరిశుద్ధపరచబడిన జ్ఞానంతో" మన దైనిక నడక లేఖనానుసారమైన నడకయైయుండాలి. **ఆత్మను** గూర్చి అపార్థాలు లేఖనానుసారంగాను జ్ఞానంగాను దిద్దబడవచ్చు. మనం దీనిలో నేర్పుగలవారం కాదు! మనం మంచిగా ఫీలవ్వడానికో, లేదా సంఘంలో సరదా పడడానికో **ఆత్మ** అనుగ్రహించబడలేదు. సాతానుకు భయపడవలసిన దానికంటే మనం ఎక్కువగా **ఆత్మను** గూర్చి భయపడనవసరం లేదు! **ఆత్మ** మనలను "ఆకర్షించే" కార్యాలను చేయడంలోనికి దిగలేదు. మనకు "మూర్ఛలు" వచ్చేలా **ఆత్మ** మనలను బలపరచదు. అలాటి అవివేకపు పని సంఘం యొక్క నమ్మదగిన తనాన్ని నాశనం చేస్తుందని పౌలు అన్నాడు (1 కొరింథీ. 14:23). **ఆత్మ** వెర్రితనాన్ని పుట్టించదు.

అవును, **ఆత్మ** మర్మమైనవాడే. దేవుడు కూడా మర్మమైనవాడే. సువార్తయు మర్మమైనదే, సంఘమూ మర్మమైనదే. ఏదియెలాగున్నా, మర్మమైనదంటే మూఢనమ్మకమో లేక దయ్యానికి సంబంధించిందో అని కాదు. **ఆత్మ** సత్యము (1 యోహాను 5:6). ఆయన సర్వ సత్యంలోనికి మనలను నడిపించాడు (యోహాను 16:13; 14:26). సత్యాన్ని తగిన జ్ఞానంతో చేపట్టాలి. మనకు లేఖనాలు, జ్ఞానము కావాలి!

## పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడు

**ఆత్మను** గూర్చిన ఏ బైబిలు స్టడీకైనా పరిశుద్ధాత్మ దేవుడు అనే వాస్తవం చాలా ప్రాముఖ్యమయ్యింది. ఈ సత్యాన్ని గ్రహించడంవలన తెలివి తక్కువంతా తొలిగించబడుతుంది. **ఆత్మ** దేవుడైయున్నాడు! దేవుడు భయభక్తులు కనుపరచబడ వలసినవాడై యున్నాడు. తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, మరియు ఆత్మయైన దేవుడు. దేవుడు క్రమానికే కర్తగాని అల్లరికి కర్త కాదు (1 కొరింథీ. 14:33, 40). అలాటప్పుడు **ఆత్మ**నుండి ఎందుకు తికమక కోరాలి?

1. **ముగ్గురైయున్న**: బైబిలు దేవుడు ముగ్గురైయున్నవాడు. ముగ్గురైయున్న, దేవత్వం, వాస్తవానికిని, ఏకత్వానికిని, సమాధానానికిని మూలమైయుంది. దేవునితో మన దైనిక నడక ముగ్గురైయున్న దేవత్వంతో.

2. **దేవుడు**: దేవుని యొక్క ముఖ్యాంశము – ఆత్మయైయున్నాడు (యోహాను 4:22–24). **ఆత్మను** గూర్చి మనం పరిశోధించక ముందు మనం గాఢంగా దేవుని ఘనపరచవలసి ఉంది. మనం అలా చేయనట్టయితే, మర్మ జ్ఞాన సిద్ధాంతము, మరియు మూఢ నమ్మకాలు వస్తాయి.

పరిశుద్ధాత్మను గూర్చి ప్రజలకు అనేక ప్రశ్నలు ఉంటాయి. **ఆత్మ** యొక్క వ్యక్తిగతమైన పేరు ఏమైయుంటుంది? **ఆత్మకు** పేరులేదు. **ఆత్మను** ప్రేమించుడని బైబిల్లో మనం ఎక్కడ ఆజ్ఞను పొందాం? ప్రత్యేకింపబడిన ఆజ్ఞ ఎక్కడా లేదు. ఏదియెలాగున్నా, ప్రాథమికంగా దేవుని ప్రేమించడం, శత్రువులను ప్రేమించడం మధ్య, తప్పక ఆయనను ప్రేమించడం యుక్తమైయుంటుంది!

**ఆత్మ** అదృశ్యమైనవాడు. మనతో వ్యక్తిగతమైన సంబంధం కలిగియుండకుండ. దేవుడు ముగ్గురైయున్నాడు. అందరు సమానంగా దేవుడే, అయినా వ్యక్తిగాను, పనిగాను వేరైయుంటాడు. వారు ఒకరితోనొకరు అనుగుణ్యంగా ఉంటారు. **ఆత్మ** తండ్రిమీదను,

కుమారునిమీదను కేంద్రీకరిస్తాడు, కాని తనమీద కాదు. మనం ఆయనను ఉన్నత స్థాయిలో నిలపడం ఆయనను మహిమపరచడం అనేవాటిని యిష్టపడడు! ఇది ఆయన శీలాన్ని పనిని ఉల్లఘించినట్టౌతుంది. మనం ఆత్మమీద దృష్టిని కేంద్రీకరించడం కాదు, కాని దేవుని మీదను, క్రీస్తు మీదను కేంద్రీకరించవలసియుంది.

**ఆత్మ** దేవుని సంగతులు ఎరుగును, దేవుని బయలుపరచుతాడు (1 కొరింథీ. 2:9–13). **ఆత్మను** కలిగియుండడానికి ఫలితం క్రీస్తు మనస్సును కలిగియుండడమే. మనం దేవుని ఎరుగనప్పుడు, దేవుని దీవెనలు కావాలని కోరడం దేవునికి అవమానం. అద్భుతాలు కావాలనడం లేక ఆత్మనుండి అనుభవాలు కావాలని **ఆత్మను** ఎరుగకయే కోరడం **ఆత్మను** అవమానపరచడమే ఔతుంది. **ఆత్మ**వలననే మనం దేవుని సంపూర్ణతచేత నింపబడతాం (ఎఫెసీ. 3:14–19). ఆత్మసంబంధమైన భక్తి అంటే "బ్లాక్ మేజిక్" గాని, "కర్మకాండ" గాని కాదు. మనకొరకని **ఆత్మ** అనుభవాలను యివ్వడు.

3. **యేసు క్రీస్తు.** యేసును మహిమపరచడానికి యేసుచే **ఆత్మ** పంపబడ్డాడు. **ఆత్మ** మనలను ఆదరించడానికి ప్రభువుచే పంపబడిన ఆదరణ కర్త (గ్రీకు: *paraclete*) (యోహాను 14:16–18, 26; 15:26; 16:7–15). తండ్రి కుమారుల వద్దనుండి **ఆత్మను** మనం ఎన్నటికిని వేరుచేయకూడదు. వారు ఏమైయున్నారో, ఆయన అదే అయ్యున్నాడు. వారు ఏమి బోధించారో, ఆయన దానిని బయలుపరచాడు. **ఆత్మను ఆత్మ** కానట్టు ప్రదర్శించే శోధనను మనం ప్రతిఘటించాలి. తెలివితక్కువ తనంవలనగాని, అమాయకత్వంవలన గాని **ఆత్మను** అవమానపరచవద్దు. క్రైస్తవ ఎదుగుదలకు అసాధారణమైన అనుభవాలు అవసరం లేదు. యేసును మనం ఎరిగి ప్రేమించి జీవించినప్పుడు, మనం **ఆత్మచేత** నడిపింపబడినవారమై యున్నామని ఎరుగుదుము.

దేవుడు క్రీస్తునందు ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును అనుగ్రహించినట్టు ఎఫెసీ. 1:3లో పౌలు తెలిపాడు. ఆత్మ సంబంధమైన ఈ ఆశీర్వాదములన్నీ ఆత్మ ద్వారానే అందించబడ్డాయి. దేవత్వమంతా ఎఫెసీ. 1:3లో పని కలిగియుంది. ఎఫెసీయులకు వ్రాయబడిన పత్రిక సంఘముపై మన దైవశాస్త్ర పుస్తకమైయుంది. అది ఎఫెసీలోని సంఘానికి రాయబడింది. దేవుడు, క్రీస్తునందు ఆత్మ సంబంధమైన ఈ ఆశీర్వాదము లన్నిటిని **ఆత్మ** ద్వారా సంఘానికి పంపుతాడు! ఆహా, అది ఎలాటి ప్రతిపాదన!

## పరిశుద్ధాత్మ మనకి

పాత నిబంధనలో తండ్రియైన దేవుడు దేవత్వానికి (త్రయానికి) ప్రాతినిధ్యమిచ్చాడు. యేసు మన మధ్య నివసించినప్పుడు కుమారుడైన దేవుడు దేవత్వానికి ప్రాతినిధ్యమిచ్చాడు (మత్తయి, మార్కు, లూకా, యోహాను). అపొ. 2లో పరిశుద్ధాత్మ దేవుడు దిగి వచ్చి, క్రీస్తు రెండవ రాకడవరకు దేవత్వానికి ప్రాతినిధ్యమిస్తాడు. మనది **ఆత్మ** యుగమైయుంది. **ఆత్మ** అంతరంగంలో నివసించడం మన రక్షణకు గ్యారంటీ అయ్యింది (అపొ. 2:38; 5:32; ఎఫెసీ. 1:14). **ఆత్మ** ప్రసాదించేవాడు కాదు; **ఆత్మ** వరమైయున్నాడు. మన దేహాలు "పరిశుద్ధాత్మకు ఆలయమై"యున్నాయి (1 కొరింథీ. 6:19, 20).

క్రీస్తు రక్తము సంఘాన్ని కొన్నది (అపొ. 20:28; ఎఫెసీ. 5:25–27; 1 కొరింథీ. 6:20). తొలి సంఘాన్ని దేవుడు నిర్మించినప్పుడు, ఆయన దానిని సరిగా చేశాడు. అపొ. 2 (పెంతెకొస్తు) నందు దేవుడు సంఘం యొక్క పనిలోనికి దిగాడు. దేవుడు "మత శాఖల వ్యాపారంలోనికి" ఎన్నడు వెళ్లలేదు. **ఆత్మ** సంఘము యొక్క జీవమైయుంది (1 కొరింథీ. 3:16). ఆయన క్రైస్తవులలో నివసించడంవలననే ఆయన సంఘంలో ఉండగలడు. నేడు భూమిమీద "పరిశుద్ధ స్థలాలు" క్రైస్తవ హృదయాలే.

దేవుడు సంఘానికి రెండు గొప్ప దీవెనలననుగ్రహించాడు: ప్రార్థన, **ఆత్మ.** దేనియందును మనం సరిగా పనిచేయడం లేదు. మనం అనుభవాలు, టెక్నిక్‌లు, పద్ధతులు, గిమ్మిక్స్ కావాలంటున్నాం; అయితే ప్రార్థించడం, **ఆత్మను** వెంబడించడంలో తప్పిపోతున్నాం. **ఆత్మపై** ఆనుకొనడంకంటె ప్రోగ్రాములమీద ఆధారపడడం సులభం. సాతాను శోధిస్తాడు, **ఆత్మ** బలపరచుతాడు (ఎఫెసీ. 3:14–19). ఎ. డబ్ల్యు. టోజర్ యిలా అన్నాడు: "ఆది సంఘంలోనుండి **ఆత్మ** తీసివేయబడియుండినట్టయితే, వారికి ఉన్నదానిలో 90% ఆగిపోయి ఉండేదే, అయితే నేడు **ఆత్మ** తీసివేయబడినట్టయితే కేవలం 10% మాత్రమే నిలిచిపోతుంది." మన హై – టెక్ భ్రమలు లేకుండ, మొదటి శతాబ్దంలోని శిష్యులు లోకానికి సువార్త ప్రకటించారు. ప్రార్థన, లేఖనాలు, మరియు **ఆత్మను** ఎన్నడు వేరుచేయకు.

**ఆత్మ** ఎక్కడున్నాడు? ఆయన్ను కనుగొనేది ఎలా? అనుభవాలలో కాదు. పెంతెకొస్తులో జరిగిన సంభవాలు ఎన్నడూ తిరిగి చేయబడలేదు; భాషలు మాట్లాడడం కూడా నిలిచిపోయింది (1 కొరింథీ. 13:8–13). **ఆత్మ** లేఖనాల్లో కన్పిస్తాడు. "క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి" (కొలస్సీ. 3:16ఎ). **ఆత్మ** – "సత్య స్వరూపియగు ఆత్మ" (యోహాను 14:17; 15:26; 16:13). అద్భుతాల కొరకు కనిపెట్టుడని నేడు ప్రజలు చెప్పబడుతున్నారు. "స్టడీ" చేయుమని పౌలు తిమోతికి ఆనాడు చెప్పాడు (2 తిమోతి. 2:15; KJV). ఆత్మ సంబంధమైన సమస్త నడిపింపు లేఖనములపై ఆధారపడి యుంది. అపొస్తలుల కార్యగ్రంథంలో ఏ ఒక్కడును కల ద్వారాగాని, దేవదూత దర్శనం ద్వారాగాని, పరిశుద్ధాత్మ నేరుగా వారిపై పని చేసినందున గాని రక్షింపబడలేదు. అన్నిటిలో మానవ ప్రమేయం ఉంది – వాక్యము, సువార్త సందేశముంది. రాజ్యము యొక్క విత్తనం దేవుని వాక్యం (లూకా 8:11). లేఖనాల్లో "పరిశుద్ధాత్మచే బాప్తిస్మం పొందమని" ఎవరును ఆజ్ఞాపింపబడలేదు లేక "వరముగా పొందుమని" కూడా చెప్పబడలేదు. ఆత్మ సంబంధమైన వ్యక్తియైయుండడానికి బదులు **ఆత్మ** వరాలు కావాలని కోరడం ఎందుకు? మానవాళి "కలిగియుండడంలో," ఆత్మ "వ్యక్తిపై" దృష్టిని కేంద్రీకరించడం జరుగుతుంది. దీనికితోడు, అద్భుతాలు సర్వసాధారణమై పోయినట్లయితే, అవి అద్భుతాలైయుండవు! ఎదుగుదలకు, పరిశుద్ధతకు మనం **ఆత్మను** వెదకవలసినవారమైయున్నాం. మనం ఏమి కాబోతున్నామో అదే అయ్యుంటాం.

ప్రేమ ఎక్కడుంటుందో అక్కడ ఆత్మను కనుగొనవచ్చు. దీనిని అరుదుగా ఆలోచిస్తారు. పరిశుద్ధాత్మ వరములను గూర్చిన రెండు అధ్యాయాలు 1 కొరింథీ. 12, 14. ఆ రెండింటి మధ్య ఏమి ఉంది? 1 కొరింథీ. 13, ప్రేమ యొక్క గొప్ప అధ్యాయం! "మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయాలలో కుమ్మరింపబడి యున్నది" (రోమా 5:5). ఆత్మ ఫలము ప్రేమ! పరీక్ష కాలము! 1 కొరింథీ. 13 చదువు,

అప్పుడు "ప్రేమ"కు బదులు "క్రీస్తును" ఉంచు. ఇది లేఖనాన్ని బాధించదు. తరువాత నీ పేరు దానికి బదులు ఉంచు. నీవు ఎలా జరిగిస్తున్నావ్? నీ జీవితం యితరుల జీవితాల్లో వ్యత్యాసం కలిగిస్తుందా? పౌలు కొరింథీయులకు యిలా తెలిపాడు: "మా హృదయముల మీద వ్రాయబడియుండి, మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరే కారా?" (2 కొరింథీ. 3:2).

**ఆత్మ** ఎక్కడున్నాడు? **ఆత్మ** "ఆత్మ ఫలములలో" కన్పిస్తాడు: అవి –"ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము; ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు" (గలతీ. 5:22, 23). ఫలము ఏక వచనం – ఫలితములు బహు వచనం. మనం ముందు దీనిమీద తరువాత దానిమీద పని చేయం. **ఆత్మ** ఫలము ఒక మూటలో వచ్చేస్తుంది. ఇది ప్రోడక్ట్‌ను తయారు చేయడం కాదు, ఫలములను పండించు భావనయైయుంది. ఆత్మ సంబంధమైన ఫలాలను సాధించడానికి మానవ క్రియలవలన ప్రయత్నించి అనేకమంది క్రైస్తవులు కలతపరచబడ్డారు! సెల్ఫ్ ఇంప్రూవ్‌మెంట్ కోర్సులు ప్రాథమికంగా విఫలమౌతాయి. **ఆత్మ**చేతనే మనం ఎదుగుతాం. అనుభవాలు, ప్రత్యేకమైన వరాలు, అద్భుతాలు అనేవాటిచేత భక్తిని కొలవేయకూడదు. ఆత్మ సంబంధమైన పరిపక్వంవలనను, మంచితనంవలనను భక్తి కొలువబడుతుంది. మనం కోరగలిగే భక్తి ఏదైనా ఉంటే, అదంతా ఆత్మ ఫలమునుండి వస్తుంది. విషయం లోపలికి తీసికొనేదే కాని, ఫలితం కాదు. నిర్ణీతమైన కాలంలో మొక్క జొన్న చెట్టు మొక్క జొన్న కండిని పండిస్తుంది. మనిషి మొక్క జొన్నలను పుట్టించలేడు. క్రీస్తునందు, ఆత్మవలన దేవుడు శిష్యులను చేస్తాడు. మనకందరికి ఆశానిగ్రహం కావాలి. మనలను మనం దేవుని స్వాధీనానికి అప్పగించుకునేవరకు, మనం మనలను వశ పరచుకొనలేం. ఆత్మ యొక్క ఫలితం క్రీస్తువలె ఉండడం. మనం "ఆత్మవలె ఉండలేం"; మనం "క్రీస్తువలె ఉంటాం." ఒక బిడ్డ జన్మించినప్పుడు సంపూర్ణంగా నరమాత్రుడు అంతకంటె ఎక్కువ మానవత్వాన్ని ఎన్నడు పొందడు. బాప్తిస్మమందు మనకు ఆత్మ అనుగ్రహించబడుతుంది. మనం యిక ఎన్నడును అధికమైన ఆత్మను పొందలేం. దేవుని పిల్లలలో ప్రతి ఒక్కడు ఆయనను "సంపూర్ణంగా" వారు కలిగియుంటారు. ప్రశ్న ఏమంటే –"ఆత్మ మనలనందరిని కలిగియుండగలడా?" ఆత్మ మనకు యివ్వబడ్డాడు. భక్తి యొక్క రహస్యం టేపుల్లోనో, సెమినార్లలోనో, అనుభవాల్లోనో, లేక గిమ్మిక్స్‌లోనో లేదు!

## ఆత్మతో నింపబడుట

ఎఫెసీ. 5లో పౌలు మూడు బలీయమైన ఆజ్ఞలు జారీ చేశాడు: "... దేవునిపోలి నడుచుకొనుడి ..." (1వ వ.). "... మీరును ప్రేమగలిగి నడుచుకొనుడి" (2వ వ.). "... వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి" (8 వ.). ఆ తరువాత యిలా అన్నాడు: "ఆత్మ పూర్ణులైయుండుడి" (18 వ.), మొదట, ఆజ్ఞ తప్పనిసరి అనే తీరులో ఉంది. "మీరు **ఆత్మ** పూర్ణులైయుండుడి." కోరుకొనడం, తీర్మానం చేసికొనడం, కార్యాలు జరిగించడం అన్నీ మనవే. ఇది నొక్కి చెప్పబడింది.

రెండవది, “పూర్ణులైయుండుడి” అనేది బహు వచనం. “మనమందరం” నింపబడాలి. “మనకందరికి” అద్భుతవరాలు ఎన్నడూ లేవు!

మూడవది, ఇది పాసివ్ వాయిస్‌లో ఉంది: “మీరు ఆత్మచేత నింపబడుదురు.” నిండుగా ఉన్న గిన్నె నింపబడనేరదు. నింపబడడానికి అప్పగించుకొని, ఖాళీ చేసికోవాలి. నిండిన పాత్రలో యికను ఏదియు చేర్చబడదు. మన అహము విషయమై చనిపోయి, అహమును కాళీ చేసికొనినప్పుడు మనము ఆత్మచేత నింపబడతాం.

నాల్గవది, ఆజ్ఞ వర్తమాన కాలంలో ఉంది. యేసు మనలను అనాథలనుగా విడిచి పెట్టలేదు (యోహాను 13:18 చూడు). “ఆత్మ పూర్ణులై నిలిచియుండుడి” అని పౌలు చెప్పుతున్నాడు. నింపబడియుండడమనేది జీవితాంతంవరకు నిలిచియుండే విధానం. మనం నింపబడ్డాం, తిరిగి నింపబడతాం. ఓడలోని తెర చాపను గాలి నింపడంతో ఒక వ్యక్తి దీనిని వర్ణించాడు.

నిన్ను గూర్చి నీవు ఈ ప్రశ్న అడుగుకో: “నా క్రైస్తవ నడకతో నేను ఆనందిస్తున్నానా?”

## వచ్చి, నాతో నడువుము.

“కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక” (రోమా 15:13).